
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్ :- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 19-11- 2026 సంపుటి : 6 సంచిక : 271 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

చెక్ బౌన్స్ కేసు..

బండ్ల గణేష్ కి ఏడాది జైలు



2లో



ట్రంప్‌ను హత్తుకున్న జిన్‌పింగ్..

చైనాకు ఎన్విడియా చిప్స్ బంద్

- విమానాశ్రయంలో అమెరికా అధ్యక్షుడిని హత్తుకున్న చైనా అధినేత
- ఎపెక్ సమావేశాల నేపథ్యంలో ఆసక్తికర పరిణామాలు
- రేపు ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ కీలక భేటీ
- షెంజెన్‌కు చేరుకున్న జపాన్ ప్రధాని సనేయి టకాయిచి

8లో

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం

- ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణలిలి
- విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలులిలి
- ఎస్సీలకు అసెంబ్లీ స్పీకర్, కేబినెట్‌లో రాజకీయ ప్రాధాన్యతలిలి
- ఉస్మానియా వర్సిటీ చరిత్రలో తొలిసారి దళితుడికి వీసీ పదవిలిలి
- అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీలోనూ కీలక పదవులు
- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యతలిలి
- సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికిపైగా కేటాయింపులిలి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్
- రెసిడెన్షియల్ స్కూళ్లపై కమిటీ ప్రశంసలు
- ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీతో సీఎం సమావేశం



హైదరాబాద్, **అభ్యుదయం** ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణను తాము అమలు చేసి చూపించామని చెప్పారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.

పంచాయతీ ఎన్నికలు.. ఎంపీ అవినాశ్‌రెడ్డిపై నిఘా పెట్టిన పోలీసు

అసెంబ్లీ స్పీకర్, కేబినెట్ మంత్రులుగా దళితులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వందేళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి దళితుడికి వీసీగా అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీలోనూ ఎస్సీ, ఎస్టీలకు వీసీ పదవులు కట్టబెడుతున్నామని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికిపైగా ఎస్సీ, ఎస్టీల కోసమే వినియోగిస్తున్నామని తెలిపారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు నేపథ్యంలో రేవంత్ సర్కార్‌ను ఫగ్గన్ సింగ్ కులస్తే కమిటీ ప్రశంసలతో ముంచెత్తింది. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,

ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తోపాటు కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మీ మాటలు, మీరు చేసిన సాయమే నాకు స్ఫూర్తి..

కేటీఆర్‌తో చంద్రకాంత్ సాగర్..

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రకాంత్ సాగర్
- చంద్రకాంత్ సాగర్‌తో ఆత్మీయంగా మాట్లాడి భోజనం చేసిన కేటీఆర్‌లిలి
- స్వయంకృషి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- మీ ప్రోత్సాహం, సహకారమే నా ఎదుగుదలకు కారణంలిలి
- 90 శాతం వైకల్యాన్ని అధిగమించి పారిశ్రామికవేత్తగా ఎదిగిన వైనంలిలి
- కోటి రూపాయల టర్నోవర్ సాధించే స్థాయికి చేరుకున్న చంద్రకాంత్ సాగర్
- దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తున్న యువ పారిశ్రామికవేత్తపై కేటీఆర్ ప్రశంసలు
- గతంలో పరిశ్రమ అభివృద్ధికి అండగా నిలిచిన కేటీఆర్



ఢిల్లీ, **అభ్యుదయం**

ప్రణవ్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత చంద్రకాంత్ సాగర్ బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ సాగర్‌తో కేటీఆర్ ఆత్మీయంగా మాట్లాడుకుంటూ కలిసి భోజనం చేశారు. అనంతరం చంద్రకాంత్ సాగర్ స్థాపించిన స్వయంకృషి ఫౌండేషన్ లోగోను కేటీఆర్ ఆవిష్కరించారు.ఉద్యోగం చేయడం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని మీరు చెప్పిన మాటలు, చేసిన సాయమే నాకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా కేటీఆర్‌తో చంద్రకాంత్ సాగర్ అన్నారు. మీరే నా బ్యాక్ బోన్..

90 శాతం అంగవైకల్యంతో ఉన్న నేను కోటి రూపాయల టర్నోవర్ చేసే స్థాయికి ఎదిగానన్నారు.90 శాతం వైకల్యాన్ని అధిగమించి పారిశ్రామికవేత్తగా ఎదిగి.. పలువురు దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తున్న చంద్రకాంత్ సాగర్‌ను కేటీఆర్ మనస్ఫూర్తిగా అభినందించారు. కేటీఆర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చంద్రకాంత్ సాగర్‌కు అండగా నిలిచి పరిశ్రమ అభివృద్ధికి సహకరించారని తెలిసిందే.

ఇజ్రాయెల్‌తో భారత్ కీలక ఒప్పందం

- రూ.1,976.40 కోట్లతో ఒప్పందంలిలి
- ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌తో రక్షణ శాఖ డీల్
- బరాక్ క్షిపణి వ్యవస్థలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్
- పాత సాంకేతికతకు స్వస్తి.. కొత్త విడిభాగాల ఏర్పాటు
- శత్రు క్షిపణులు, గగనతల దాడులను సమర్థంగా ఎదుర్కొనేలా చర్యలులిలి
- భారత యుద్ధనౌకల రక్షణ సామర్థ్యం మరింత పటిష్టం



ఢిల్లీ, **అభ్యుదయం** భారత నావికాదళానికి చెందిన బరాక్ పాయింట్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థ ఆధునికీకరణ కోసం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌తో రూ.1,976.40 కోట్ల కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బుధవారం న్యూఢిల్లీలో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందంపై ఇరుదేశాలకు చెందిన అధికా రులు సంతకాలు చేశారు. దీంతో భారత నావికా దళ యుద్ధనౌకలపై ఉన్న బరాక్ క్షిపణి వ్యవస్థల్లోని హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను సమగ్రంగా ఆధునికీకరిస్తారు. పాత సాంకేతికత స్థానంలో కొత్త విడిభాగాలను అమర్చే అబోలెసెన్స్ మేనేజ్‌మెంట్ ప్రక్రియను కూడా ఈ ఒప్పందంలో భాగంగా నిర్వహి స్తారు. ఈ అప్‌గ్రేడ్ ద్వారా శత్రు దేశాల క్షిపణులు, ఇతర గగనతల దాడుల నుంచి భారత యుద్ధ నౌకలకు మరింత బలమైన, ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల రక్షణ సామర్థ్యం లభిస్తుంది.

బరాక్ క్షిపణి వ్యవస్థ అనేది యుద్ధ నౌకల పైనుంచి గగనతల ముప్పులను సమర్థవంతంగా అడ్డుకునే ఓ కీలకమైన రక్షణ కవచం. ఈ ఒప్పందంతో నావికాదళ సామర్థ్యం మరింత పటిష్టం అవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

చెక్ బౌన్స్ కేసు.. బండ్ల గణేష్ కి ఏడాది జైలు



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కు న్యాయస్థానంలో మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ఏడాది సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 95 లక్షల భారీ జరిమానా విధిస్తూ ఒంగోలు కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి గుంటూరు జిల్లా ముప్పాళ్ల గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి, బండ్ల గణేష్ తన నిర్మాణ సంస్థ పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరిట రూ. 95 లక్షల విలువైన చెక్కును ఇవ్వడం జరిగింది.

అయితే బ్యాంక్ ఖాతాలో సరిపడా నగదు లేకపోవడంతో ఆ చెక్ బౌన్స్ అయ్యింది. డబ్బుల చెల్లింపు విషయంలో సరైన స్పందన లేకపోవడంతో బాధితుడు ఒంగోలు కోర్టును ఆశ్రయించాడు. ఈ కేసుపై సుదీర్ఘ విచారణ జరిపిన న్యాయస్థానం, ఇరువర్గాల వాదనలు విన్న అనంతరం నేరం రుజువు కావడంతో బండ్ల గణేష్‌ను దోషిగా తేల్చింది. ఏడాది జైలు శిక్ష, రూ. 95 లక్షల జరిమానాతో పాటు.. కేసు విచారణ నిమిత్తం బాధితుడికి అయిన కోర్టు ఖర్చులను కూడా ఆయనే పూర్తిగా భరించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

కాగా, ఈ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు బండ్ల గణేష్‌కు నెల రోజుల గడువు లభించినట్లు సమాచారం. గతంలోనూ 2017లో దర్శకుడు వక్కంతం వంశీకి సంబంధించిన వ్యవహారంతో సహా పలు చెక్ బౌన్స్ కేసుల్లో బండ్ల గణేష్‌కు కోర్టులు శిక్షలు విధించగా, ఆయన హైకోర్టుల్లో అప్పీల్‌కు వెళ్లాడు. తాజాగా ఒంగోలు కోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి టాలీవుడ్ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.టాలీవుడ్ సినిమాలు

ఇక కోర్టు తీర్పుపై బండ్ల గణేష్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. 'భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థలపై నాకు అపారమైన గౌరవం ఉంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి వ్యవస్థకు ఒక ప్రత్యేకమైన గౌరవం, బాధ్యత ఉన్నాయి. జిల్లా కోర్టు నుంచి హైకోర్టు, అక్కడి నుంచి సుప్రీంకోర్టు వరకు న్యాయం కోరేందుకు రాజ్యాంగం మనకు అవకాశం కల్పించింది. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసంతో, చట్టాన్ని గౌరవిస్తూ ముందుకు సాగడమే నా నమ్మకం' అంటూ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

పులివెందులలో నామినేషన్ల అడ్డగింతపై హైకోర్టు ఆగ్రహం



వైఎస్సార్‌జిల్లా: పులివెందులలో నామినేషన్ల అడ్డగింతపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దగ్గరుండి అభ్యర్థులతో నామినేషన్ వేయించాలని ఎస్పీకి ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీ ఎన్నికల నామినేషన్లలో అక్రమాలపై వైఎస్సార్‌సీపీ హైకోర్టును ఆశ్రయించింది. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి, చక్రాయపేటల్లో అరాచకంపై పిర్యాదు చేసింది. అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని కోర్టుకు విన్నవించింది. రెండు మండలాల్లో 21 గ్రామ పంచాయతీల్లో అడ్డుకున్నారని కోర్టుకు తెలిపింది. వైఎస్సార్‌సీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆ 21 గ్రామాల్లో దగ్గరుండి నామినేషన్లు వేయించాలని హై కోర్టు ఆదేశించింది.

ఏలూరు జిల్లాలో పెద్దపులి కలకలం..

డ్రోన్ కెమెరాలకు చిక్కిన పులి జాడ!



ఏలూరు, నవంబరు 18: ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ముసునూరు మండలం రమణక్కపేట అటవీ ప్రాంతంలోని కొండగట్టుపై సేదతీరుతున్న పెద్దపులిని ప్రత్యేక రెస్క్యూ బృందం డ్రోన్ కెమెరాల సాయంతో గుర్తించింది. పగటిపూట విశ్రాంతి తీసుకుంటూ, రాత్రి వేళల్లో సంచరించడం పెద్దపులుల సహజ లక్షణమని ఫారెస్ట్ రేంజర్ తెలిపారు. పులి కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. గతంలో పులి మెడకు అమర్చిన జీపీఎస్ ట్రాకింగ్ కాలర్ సాయంతో దాని కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

అరకులోయలో యువతి అనుమానాస్పద మృతి

అల్లూరి జిల్లా, నవంబరు 18 : అల్లూరి జిల్లాలోని అరకులోయలో యువతి అనుమానాస్పదస్థితిలో మృతిచెందింది. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. చొంపి జంక్షన్ సమీపంలోని హైవే బ్రిడ్జి కింద వాగులో యువతి మృతదేహం లభ్యమైంది. మృతురాలిని డుంబ్రిగుడ మండలం గుంటగన్నెల గ్రామానికి చెందిన ఐటీఐ విద్యార్థిని మీనా (20)గా గుర్తించారు. యువతి ముఖంపై తీవ్ర గాయాలు ఉండటంతో, ఆమెను కొట్టి హత్య చేసి వాగులో పడేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. యువతిది అనుమానాస్పద మృతిగా అరకులోయ పోలీసులు కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నేతలకు అవినాష్ రెడ్డి సవాల్



వైఎస్సార్ జిల్లా: కడప జిల్లాలో రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీ జిల్లా రైతు అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డిపై టీడీపీ నేతలు, కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని వైఎస్సార్సీపీ ఆరోపించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రసాద్ రెడ్డి కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రిమ్స్‌కు చేరుకుని ఆయనను పరామర్శించారు. దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇతర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను కూడా ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలన సరిగా లేకపోవడంతో ఓడిపోతామనే భయంతోనే దాడులకు దిగుతున్నారని విమర్శించారు. కడప జిల్లాలో పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతూ వైఎస్సార్సీపీ కార్యకర్తలపై ఇష్టానుసారంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దాడులు చేయడం కాకుండా, నామినేషన్లు వేసి ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తేల్చుకోవాలని టీడీపీ నేతలకు అవినాష్ రెడ్డి సవాల్ విసిరారు.

ట్రంప్‌ను హత్తుకున్న జిన్‌పింగ్..

చైనాకు ఎన్విడియా చిప్స్ బంద్



షెంజెన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ప్రస్తుతం ఆసియా పర్యటనలో ఉన్నారు. ఇవాళ ఆయన చైనాలోని షెంజెన్ చేరుకున్నారు. అక్కడ దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్.. ట్రంప్‌కు స్వాగతం పలికారు. విమానం దిగిన తర్వాత ట్రంప్‌ను జిన్‌పింగ్ హత్తుకున్నారు. ట్రంప్ రాక సందర్భంగా రెడ్‌కార్పెట్ పరిచారు. ఇదే సంవత్సరం జిన్ పింగ్ అమెరికాలో టూర్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో వాషింగ్టన్‌లో విమానాశ్రయానికి వెళ్లి ట్రంప్ స్వాగతం పలికారు. అయితే ఎపెక్ సమావేశాల్లో పాల్గొనేందుకు ట్రంప్ షెంజెన్ చేరుకున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి రేపు ముగ్గురు సమావేశంకానున్నారు. జపాన్ ప్రధాని సనేయి టకాయిచి కూడా షెంజెన్ చేరుకున్నారు. తొలిసారి ఆమె చైనాలో పర్యటిస్తున్నారు. తైవాన్ అంశంలో ఈ రెండు దేశాల మధ్య ఇటీవల మాటల యుద్ధం సాగింది.మరో వైపు అమెరికాకు చెందిన ఎన్విడియా కంపెనీ తన ఏఐ చిప్స్ సరఫరాను చైనాకు నిలిపివేసింది. చైనా మహిళతో రిలేషన్‌లో ఉన్నట్లు చెప్పిన ఎన్విడియా సీఈవో జేన్సన్ హువాంగ్ కొన్ని రోజుల క్రితం ఆ కంపెనీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అలిస్ హువాంగ్ వ్యాపారి కాదు అని, ఆమెకు చైనా ఇంటెలిజెన్స్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. అయితే చిప్స్ తయారీలో నెంబర్ వన్ అయిన ఎన్విడియా.. తన కంపెనీ ఉత్పత్తులను చైనాకు అమ్మరాదు అని నిర్ణయించింది.

పులివెందులలో ఉద్రిక్తత..

పలుచోట్ల వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు



కడప, నవంబర్ 18: జిల్లాలోని పులివెందుల నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల నేపథ్యంలోనే పలు ప్రాంతాల్లో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ప్రధానంగా చక్రాయపేట, వేంపల్లి, వేముల మండలాల్లో గొడవలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల ఇరువర్గాల మధ్య వాగ్వాదాలు తీవ్రరూపం దాల్చి ఏకంగా దాడులకు దారితీసినట్లు తెలుస్తోంది.చక్రాయపేట మండలం సురభి నాగులగుట్టపల్లిలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుకుంది. ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో పరస్పరం దాడులకు దిగారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు వేముల మండల కేంద్రంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. వేంపల్లెలో వైసీపీ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు వైసీపీ నేత సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన జనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రోడ్డుపై బైఠాయించి వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నాకు దిగారు. పులివెందుల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు జరగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

నిజాంపేట్‌లో కల్తీ మద్యం దందా.. లిక్కర్ మార్ట్ యజమాని అరెస్ట్

హైదరాబాద్, నవంబర్18: నగరంలోని నిజాంపేట్‌లో కల్తీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్న లిక్కర్ మార్ట్ యజమాని గంధం ప్రవీణ్ గౌడ్‌ను ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి నకిలీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు ప్రవీణ్ గౌడ్‌తోపాటు స్వాధీనం చేసుకున్న నకిలీ మద్యం బాటిళ్లను నిజాంపేట ఎక్సైజ్ స్టేషన్‌లో డీటీఎఫ్ అధికారులు అప్పగించారు.లిక్కర్ మార్ట్‌ను సీజ్ చేశారు. కొంతకాలంగా ప్రవీణ్ గౌడ్ కల్తీ మద్యం విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు గుర్తించారు. ఖరీదైన మద్యం బాటిళ్ల మూతలు తీసి.. అందులో కొంత మద్యాన్ని తొలగించి అతడు నీరు, చీప్ లిక్కర్ కలుపుతున్నట్లు కనుగొన్నారు. ఇలా అసలు మద్యానికి బదులుగా నాసిరకం మద్యం విక్రయిస్తున్నాడని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ప్రీమియం, మీడియం బ్రాండ్ మద్యం బాటిళ్లే లక్ష్యంగా ప్రవీణ్ గౌడ్ ఈ కల్తీ దందా నిర్వహిస్తున్నాడని ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు వివరించారు.

లోకేష్‌పై కొడాలి నాని ఆగ్రహం



గుడివాడ: విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.9,600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిల గురించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రశ్నిస్తే, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే చెల్లించామని పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. బకాయిలను చెల్లించకుండా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, దీంతో పేద విద్యార్థులు చదువులు కొనసాగించలేక మధ్యలోనే విద్యకు దూరమయ్యే దుస్థితి ఏర్పడిందని ఆయన ధ్వజమెత్తారు. గుడివాడలో ఆయన మాట్లాడిన వీడియోను ఆయన మీడియాకు విడుదల చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థులకు అందాల్సిన విద్యాదీవెన,

ఏడాదికి ఒకసారి వసతిదీవెన నిధులను క్రమం తప్పకుండా విడుదల చేశామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ కారణంగా చివరి త్రైమాసికానికి సంబంధించిన బకాయిలు మాత్రమే మిగిలాయని, అంతేకాకుండా గతంలో 2014--19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం వదిలివెళ్లిన సుమారు రూ.2 వేల కోట్ల బకాయిలను సైతం జగన్ ప్రభుత్వమే చెల్లించిందని గుర్తు చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.

వైఎస్ భారతిని తిడితే ఎందుకు ఖండించడం లేదు?

సోషల్ మీడియా వేదికగా జనసేనకు చెందిన సైకోలు వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై, ముఖ్యంగా వైఎస్ భారతిపై అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దాడులకు దిగుతుంటే చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? తన భార్యను అవమానించారని గతంలో గుక్కపట్టి ఏడ్చిన చంద్రబాబు, తన తల్లిని దూషించారని ఆవేదన వ్యక్తం చేసిన లోకేష్.. నేడు వైఎస్ భారతిపై ఇంతటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు? మహిళలపై జరిగే అవమానాలను రాజకీయాలకు అతీతంగా ఖండించాల్సిన బాధ్యత లేదా? జనసేనకు చెందిన వ్యక్తులు చేస్తున్న ఈ నీచమైన వ్యాఖ్యలను కూటమి నాయకులు ఎందుకు ఖండించడం లేదు? వారి మౌనం వారి రాజకీయ సంస్కారాన్ని తెలియజేస్తోంది.

మీ మంచికే చెప్తున్నా, రాజీనామా చేసి ఎక్కడికైనా పారిపోండి

ఎన్నికల స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగితే వైఎస్సార్‌సీపీదే విజయం

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే ధైర్యం చంద్రబాబు ప్రభుత్వానికి లేదని ఇప్పటికే అనేక ఘటనలు నిరూపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ బలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి రాయలసీమ నుంచి పల్నాడు వరకు సుమారు 17 మున్సిపాలిటీల్లో, అనేక జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోలీసులను,

కార్పొరేషన్ ఎన్నికల్లో తొలిరోజు 33 నామినేషన్ల ఉపసంహరణ

శ్రీకాకుళం (నవంబర్ 18):- నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా తొలి రోజైన బుధవారం శ్రీకాకుళం కార్పొరేషన్ కి సంబంధించి వివిధ డివిజన్లకు చెందిన 33 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు అదనపు ఎన్నికల అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఉపసంహరించుకున్న వారిలో తెదేపా తరపున 18 మంది, వైకాపా నుంచి 15 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

నామినేషన్ల పరిశీలన అనంతరం 60 డివిజన్ల కార్పొరేటర్ స్థానాలకు 466 నామినేషన్లు ఆమోదం పొందగా, బుధవారం జరిగిన ఉపసంహరణల తర్వాత ప్రస్తుతం 433 నామినేషన్లు బరిలో నిలిచినట్లు వివరించారు. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు ఉందని, అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

స్థానిక సంస్థల పరోక్ష ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశాం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

: శ్రీకాకుళం (నవంబర్ 18):- జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతూ, గురువారం (నవంబర్ 19) మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ), శుక్రవారం (నవంబర్ 20) జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ (జెడ్పీ చైర్మన్) పరోక్ష ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికల కోసం మండల పరిషత్ హాళ్లలో ప్రిసైడింగ్ అధికారులను నియమించామని, గెలుపొందిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు.

మరోవైపు, మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ, పురపాలక ఎన్నికలకు కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. మొదటి విడతలో భాగంగా ఈ నెల 26న ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలోని పంచాయతీలతో పాటు శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, ఆమదాలవలస మున్సిపాలిటీలకు పోలింగ్ జరుగుతుందన్నారు. పంచాయతీ ఓట్ల లెక్కింపు అదే రోజున, మున్సిపల్ ఓట్ల లెక్కింపు నవంబర్ 30న నిర్వహిస్తామని చెప్పారు. రెండో విడత నవంబర్ 29న, మూడో విడత డిసెంబర్ 2న పోలింగ్ జరగనుందని, ప్రజాస్వామ్య బలోపేతం కోసం ఓటర్లందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఏపీకి వరస తుఫానులు ఎందుకు వస్తున్నాయి ?



ఏపీకి వరస తుఫానులు ఎందుకు వస్తున్నాయి ? కేవలం ఇరవై రోజుల వ్యవధి మాత్రమే. ఏపీకి మూడు భారీ తుఫాన్లు వచ్చి పడ్డాయి. అవి కూడా ఏ మాత్రం విరామం ఇవ్వకుండా ఒక దానిని మించి మరొకటి రావడం అంటే ఏపీ ఏ విధంగా తట్టుకోగలదు అన్నది ఒక పెద్ద చర్చ. అయితే ఈ తుఫాన్లు వరసగా రావడం వెనక ఏమి జరుగుతోంది అన్నది ఇక్కడ కీలకమైన అంశంగా ఉంది. ఇక చూసుకుంటే ఏపీకి అక్టోబర్ చివరి వారం తొలి తుఫాన్ తో సంక్షోభానికి నాంది పలికింది. దాని పేరు ఆర్నాబ్. చేయాల్సిన విధ్వంశం అంతా చేసి వెళ్ళిపోయింది. అది ముగిసీ ముగియక ముందే మొరసు తుఫాన్ ఏపీకి వచ్చింది. ఈ తుఫాన్ నవంబర్ 2-3 తేదీల మధ్య ఏపీని అతలాకుతలం చేసింది. ఈ రెండు భీకర తుఫాన్ల వల్ల ఏపీకి వాటిల్లిన నష్టం అక్షరాలా ఏడు వేల కోట్లు పై మాటగా ఉంది. ఇపుడు ఆక్వాన్ పేరుతో మూడవ తుఫాన్ దూసుకుని వస్తోంది. దాంతో మరోసారి కోస్తాంధ్రా వణికిపోతోంది. ూశ్రీంశీ =ఘఎ - 2019 లెక్కలు వేరు.. 2024 తర్వాత పరిస్థితి వేరు : జగన్ కేసుల్లో ఈడీ దూకుడుకు కారణమిదేనా? సీజన్ అయినా సరే : సాధారణంగా అక్టోబర్ నవంబర్ నెలలు ఏపీకి తుఫాన్ల సీజన్ అన్నది తెలిసిందే. ఈ సీజన్లలో ఎక్కువగా తుఫాన్లు వస్తాయి. గత చరిత్ర చూస్తే అదే స్పష్టం అవుతోంది. 1977లో వచ్చిన దివిసీమ ఉప్పెన ఈ రోజుకీ జనాలను భయపెడుతోంది అంటే నవంబర్ 19న వచ్చిన పెను తుఫాన్ ప్రభావమే అది. ఇలా ఎన్నో తుఫాన్లు ఈ సీజన్ లో వచ్చి ఏపీని బీభత్సం చేశాయి. మరి వరస తుఫాన్లు ఇంత తక్కువ సమయంలో రావడం మాత్రం ఇదే తొలిసారి అని చెప్పాలి. దానికి వాతావరణంలో పరిస్థితులు అనుకూలించడమే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో పాటు, గాలుల దిశ, వాతావరణ పీడన పరిస్థితులు ఇవన్నీ ఒక్కసారిగా కలిసిరావడం వల్లనే తక్కువ సమయంలో ఎక్కువ తుఫాన్లు వస్తున్నాయని అంటున్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి అయ్యే ఖర్చుతో మెడికల్ కాలేజీలు కట్టొచ్చు కదా.. ప్రభుత్వానికి పేర్ని నాని సూటి ప్రశ్న ూఽఒజవతీఅంవఎవత్ అధిక ఉష్ణోగ్రతలు : ఇక చూస్తే ప్రస్తుతం బంగాళాఖాతంలో వేడి వాతావరణం ఉందని చెబుతున్నారు. ఈ వేడి అలాగే తేమ అన్నవే తుఫాన్లకు ఊపిరి పోస్తాయని చెబుతున్నారు. అలాగే సముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడం నీరు అంతా ఆవిరిగా మారుతుంది. అలా వాతావరణంలోకి తేమ రూపంలో ఇది చేరుతుంది. ఈ తేమ అల్ప పీడన వ్యవస్థలు బలపడడానికి ఎంతగానో సహకరిస్తుంది. ఇపుడు చూస్తే ఎల్ నినో ప్రభావం కూడా ఉంది. దాంతో ఇవన్నీ కలిసి ఏపీలో వరస తుఫాన్లకు కారణం అవుతున్నాయని అంటున్నారు.

రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలన

జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ సమక్షంలో.



శ్రీకాకుళం (నవంబర్ 18)రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో బుధవారం ఎచ్చెర్ల మండలంలో ఎస్.ఎం.పురం,పొందూరు మండల లో లోలుగు తోపాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ సందర్శించారు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు అధికారులు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఆటంకాలు కలగ కుండా, అభ్యర్థులు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావర ణంలో తమ నామినేషన్లు దాఖలు చేసుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100, 200 మీటర్ల పరిధిలో నిబంధనల మేరకు పోలీసు ఆంక్షలు అమలు చేస్తూ, పోలీసు యాక్ట్ 30, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో నిరంతర పోలీసు నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, డ్రోన్ కెమెరాల ద్వారా పరిస్థితులను పర్యవేక్షించాల న్నారు.కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులుగా గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు వాహనాల మళ్లింపు చేపట్టాలని తెలిపారు

. నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ప్రతి కదలికను నిశితంగా గమనించాలని సూచించారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించరాదని సూచించారు. 13 మండలాల్లో మూడు రోజుల పాటు కొనసాగనున్న నామినేషన్ల ప్రక్రియలో ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలకు కూడా తావులేకుండా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రతి అభ్యర్థి తన నామినేషన్‌ను స్వేచ్ఛగా దాఖలు చేసుకునే విధంగా పోలీసు యంత్రాంగం సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

డంపింగ్ యార్డులో లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిననగరపాలక సంస్థ కమిషనర్



భారత్ పవర్ న్యూస్: శ్రీకాకుళం (నవంబర్.18) నగరపాలక సంస్థ పరిధిలోని తండెంవలసలో ఉన్న డంపింగ్ యార్డులో చేపడుతున్న లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ (పాత చెత్త శుద్ధి, వ్యర్థాల తొలగింపు) పనుల పురోగతిని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ జి. శ్రావణ్ కుమార్ క్షేత్రస్థాయిలో బుధవారం సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా డంపింగ్ యార్డులో గతంలో పేరుకుపోయిన లెగసీ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేయడం, వ్యర్థాలను వేర్వేరుగా విభజించడం, వాటి పరిమాణాన్ని తగ్గించడం తదితర పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాసెసింగ్ విధానాన్ని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు..అలాగే డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ, దుర్వాసన, దోమల వ్యాప్తి, పర్యావరణ కాలుష్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో పూర్తిస్థాయిలో ప్రాసెసింగ్ చేయడం, మరింత సమర్థవంతంగా పూర్తి చేసేం దుకు ఇంజనీరింగ్ ప్రజారోగ్య విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, పనులను వేగవంతం చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. పి. సుధీర్ కుమార్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ప్రతి ఒక్కరూ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ -- 2026 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా విభజించి పారిశు ధ్య సిబ్బందికి అందించాలని, రోడ్లు, కాలువలు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిం చారు.అలాగే నగర పరిశుభ్రత అనేది కేవలం నగరపాలక సంస్థ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలందరూ నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములై, నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కమిషనర్ శ్రీ జి. శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

ఈ క్షేత్రస్థాయి పర్యటనలో కమిషనర్ గారితో పాటుగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. పి. సుధీర్ కుమార్ మున్సిపల్ ఇంజనీర్ శ్రీ కె. రవి శర్మ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీమతి సృజన నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ప్రజా ఆరోగ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమెరికాపై ఇరాన్ కుట్రలు..



వాషింగ్టన్: అమెరికాకు ఇరాన్ నుంచి ముప్పు గణనీయంగా పెరిగిందని యూఎస్ జాతీయ నిఘా విభాగం డైరెక్టర్ జే క్లేటన్ వెల్లడించారు. అమెరికా లోపల, వెలుపల ఇరాన్‌కు సంబంధించిన ప్రాణాంతక కుట్రలు ఎక్కువయ్యాయని హెచ్చరించారు. బుధవారం అమెరికా ప్రతినిధుల సభ హోంల్యాండ్ సెక్యూరిటీ కమిటీ నిర్వహించిన విచారణలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ పౌరులపై ఇరాన్‌కు చెందిన వ్యక్తులు దాడులకు కుట్రలు పన్నుతున్నారని, వాటిని గుర్తించడం, అడ్డుకోవడం, ఎదుర్కోవడంపై అమెరికా దృష్టి సారించిందని తెలిపారు.

అమెరికాలో డర్టీ బాంబు పేల్చేందుకు ఇరాన్ కుట్ర పన్నుతోందంటూ వచ్చిన వార్తలపై ప్రశ్నించగా క్లేటన్ స్పందించారు. అయితే నిఘా సమాచారానికి సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు నిరాకరించారు. ఆన్‌లైన్ ద్వారా తీవ్రవాద భావజాలం వ్యాప్తి చెందడం కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. విదేశీ తీవ్రవాద నెట్‌వర్క్‌లు అమెరికాలో నివసిస్తున్న వ్యక్తులపై ప్రభావం చూపుతున్నాయని, ఈ ముప్పు ఊహాజనితం కాదని, వాస్తవమని స్పష్టం చేశారు.

అయితే ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్ క్రిస్టోఫర్ రైయా మరో కోణాన్ని వివరించారు. దాడులకు సంబంధించిన సమాచారం అందినంత మాత్రాన వాటిని అమలు చేసే సామర్థ్యం నిందితులకు ఉందని అర్థం కాదన్నారు. కొన్ని నివేదికలు కేవలం ప్రణాళికల స్థాయిలోనే ఉన్నాయని, అయినప్పటికీ వాటిని తేలిగ్గా తీసుకోవడం లేదని చెప్పారు.

ఇదిలా ఉండగా ఇజ్రాయెల్ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్, అమెరికా సెంట్రల్ కమాండ్ అధిపతి అడ్మిరల్ బ్రాడ్ కూపర్ బుధవారం టెల్ అవీవ్‌లో సమావేశమయ్యారు. మధ్యప్రాచ్య పరిణామాలు, భద్రతాపరమైన సవాళ్లు, ఇరు దేశాల సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సమావేశంలో ఇజ్రాయెల్ మొసాద్ చీఫ్ రోమన్ గోఫ్మన్ కూడా పాల్గొన్నారు.మరోవైపు ఇరాన్‌పై తిరిగి సైనిక చర్యలు చేపట్టే అంశంపై అమెరికా, ఇజ్రాయెల్ చర్చిస్తున్నాయి. ఇరాన్ బ్రహ్మోయిన్‌పై ఈ వారంలో పలుమార్లు విఫల దాడులకు ప్రయత్నించిన నేపథ్యంలో, మంగళవారం అమెరికా ఖేష్మ్ ద్వీపంపై దాడి చేసింది. దీనిని ఆత్మరక్షణ చర్యగా అమెరికా వర్గీకరించింది.


పెద్దేవం పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం: చిన్నబురయ్య



కొవ్వూరు ప్రతినిధి, తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో కూటమి పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థితో పాటు 14 మంది వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు నామన చిన్నబురయ్య ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా బరిలోకి దిగుతున్నారు. ఈ సందర్భంగా నామన చిన్నబురయ్య విలేకరులతో మాట్లాడుతూ, పెద్దేవం పంచాయతీని అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా తీర్చిదిద్ది సమగ్ర అభివృద్ధి సాధించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.
రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి టీవీ రామారావుల కూటమి నాయకుల సంపూర్ణ సహకారంతో గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామని, కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ అందేలా కృషి చేస్తామని ఆయన భరోసానిచ్చారు. గ్రామ సర్వతోముఖాభివృద్ధికి, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే జనసేన పార్టీ అభ్యర్థులను ప్రజలందరూ ఆశీర్వదించి, అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామ ఓటర్లను కోరారు. ఎన్నికల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేసి అభ్యర్థుల విజయం కోసం ఐక్యంగా శ్రమించాలని పిలుపునిచ్చారు.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి మంత్రాలయాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా...

ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి బి. సావిత్రిబాయి



మంత్రాలయం నవంబర్ 18
మంత్రాలయం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆఫీసులో సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్లు మొదటి రోజు కావడంతో మొట్టమొదటిగా వి.మురళి కృష్ణ స్వామి ఆయన సతీమణి సర్పంచ్ అభ్యర్థిగా బి.సావిత్రిబాయి బుధవారం రోజున ఉదయం మంత్రాలయం గ్రామపంచాయతీ ఆఫీస్ కు చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కు 11:30 గంటలకు నామినేషన్ కు సంబంధించిన పత్రాలను అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర స్వామి కృప వల్ల శ్రీ సుబుదేంద్ర తీర్థుల స్వామి వారి ఆశీర్వాదంతో ఈరోజు ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని అందువలన ఈరోజు నామినేషన్ వేయడం జరిగిందని ఆమె అన్నారు. మంత్రాలయం గ్రామ ప్రజలు నన్ను నిండు మనసుతో దీవించి ఆశీర్వదించి గెలిపించాలని వారు ప్రజలను కోరారు. నేను సర్పంచ్ గా గెలిస్తే మంత్రాలయం ప్రజలకు నీటి సమస్య లేకుండా చేస్తానని, అలాగే ఏ సమస్య వచ్చినా ఖచ్చితంగా నెరవేరుస్తానని, మంత్రాలయాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని మంత్రాలయం గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి సేవలు అందిస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ టి. వెంకన్న.



వరంగ త్వరలో ప్రారంభం కానున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదాల నివారణకు పటిష్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న సూచించారు. బుధవారం ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ పరికరాలు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ ప్రారంభానికి ముందే అన్ని భద్రతా ప్రమాణాలను పూర్తిస్థాయిలో అమలు చేసి, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.అనంతరం హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రం, అంబేద్కర్ భవన్‌లలో చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనల్లో బల్దియా ఫైర్ సేఫ్టీ అధికారి రాజేశ్వర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

సామాజిక భద్రతకు పెద్దపీట అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు.

వర్ధన్నపేట నియోజకవర్గంలో 2,161 మందికి చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.





వరంగల్
సమాజంలోని పేదలు, నిరుపేదలు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారికి ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.
బుధవారం సాయంత్రం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో గ్రేటర్ వరంగల్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గ లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్నలతో కలిసి లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తోందని కొనియాడారు.సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు అనే లక్ష్యంతో ప్రభుత్వం చేయూత పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత వృత్తులపై ఆధారపడిన వారికి ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమన్నారు. పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు ఆత్మగౌరవంతో జీవించేందుకు భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.
గ్రేటర్ వరంగల్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 2,161 మంది లబ్ధిదారులకు నూతనంగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో 1,426 మంది వితంతువులు, 478 మంది దివ్యాంగులు, 139 మంది కల్లుగీత కార్మికులు, 5 మంది చేనేత కార్మికులు, 20 మంది అవివాహిత ఒంటరి మహిళలు, 93 మంది వివాహిత ఒంటరి మహిళలు ఉన్నారు.
అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు మంజూరు చేయడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, హనుమకొండ జిల్లా డీఆర్‌డీఏ అధికారి మేన శ్రీను, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో మహిళలకు అగ్రస్థానం


వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.





హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి,జీడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న, తదితరులు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో మహిళలకు అగ్రస్థానం కల్పిస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.
బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, తదితరులు హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు అనంతరం లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళల సాధికారత సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మహిళల అభ్యున్నతికి చేపడుతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సానుకూల మార్పులు తీసుకొస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులందరికీ చేయూత పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు ప్రజాప్రతినిధుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అధికార యంత్రాంగమే నేరుగా వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్లు మంజూరు చేసే విధానానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఒకే రోజు 2,698 మందికి పెన్షన్ల మంజూరు పత్రాలు అందించడం ప్రజాపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయని ఎమ్మెల్యే వివరించారు. సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, ఇతర సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తున్నామని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అర్హులైన మిగతా లబ్ధిదారులకు కూడా దశలవారీగా ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఒకేసారి మంజూరు చేయడం సాధ్యం కాదని, అర్హత ఆధారంగా విడతలవారీగా అందిస్తామని స్పష్టం చేశారు. ఇళ్ల స్థలం ఉన్న అర్హులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే విధానాన్ని కూడా వివరించారు. పేదల గృహ అవసరాలను తీర్చేందుకు కొత్తగా టవర్స్ నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామని తెలిపారు. పెన్షన్ల మంజూరులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.లబ్ధిదారుల నుంచి పెన్షన్లు లేదా ఇతర సంక్షేమ పథకాల మంజూరు కోసం ఎవరైనా ఒక్క రూపాయి డిమాండ్ చేసినా సహించేది లేదని హెచ్చరించారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా అర్హులైన ప్రజలకు చేరాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఎవరైనా డబ్బులు అడిగితే తన క్యాంపు కార్యాలయానికి లేదా స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇప్పటికే పెన్షన్లు మంజూరైన వారితో పాటు ఇంకా అర్హత ఉండి పెన్షన్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్యాంపు కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం లేదా మున్సిపల్ అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజులు ఆలస్యమైనా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్రంలో చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం వేలాదిగా వచ్చిన లబ్ధిదారులతో ఒక పండగ వాతావరణంలా కనిపిస్తుందన్నారు
కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్ల కోసం అనేక దరఖాస్తులు వస్తుంటాయని పేర్కొన్నారు. వారందరికీ పింఛన్లు మంజూరు అవుతుండడంతో లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. పింఛన్ల మంజూరు నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పింఛన్లు కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో సహాయకరంగా నిలుస్తుందన్నారు.కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ దాదాపు పదేళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు నేడు పెన్షన్లు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాలనీల్లో మౌలిక వసతులు, మురికివాడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లనుఅర్హులకు అందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకుకృషి చేస్తున్నారని ప్రశంసించారు.

విశ్వాసం ఏకాగ్రత ఉంటే విజయం మీదే - రాజేంద్రప్రసాద్..





ఆదిలాబాద్ ప్రతినిధి : కార్పొరేట్ జనరల్ మేనేజర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ బుధవారం మందమర్రి ఏరియాలో పర్యటించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సన్మానించారు. సింగరేణి హై స్కూల్ పాఠశాలను సందర్శించిన రాజేంద్రప్రసాద్ అనంతరం విద్యార్థులతో ముఖాముఖి జరిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో విజయం సాధించడానికి విశ్వాసం, ఏకాగ్రత ఉంటే విజయం తమదే అవుతుందని అన్నారు. కష్టంగా కాకుండా ఇష్టంగా చదుకోవాలని క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయాన్ని అందుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెరిగేలా భవిష్యత్తుకు ఉపయోగపడే పలు విలువైన సూచనలు చేశారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను ఆంగ్లం, హిందీ, తెలుగు భాషల్లో సిద్ధహస్తులను చేయాలని అన్ని భాషలో విద్యార్థులకు తప్పనిసరిగా పూర్తి పట్టు ఉండేలా విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు గణితంలో కూడా చురుకుదనాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి విద్యార్థి ఏదైనా విషయాన్ని పట్టుదలతో నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని మార్గనిర్దేశం చేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం స్కూల్ బస్సులు ఇప్పటికే వచ్చాయని, అతి త్వరలోనే విద్యార్థులకు బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పాఠశాలను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు డిజిటల్ బోర్డులు, ఆధునిక కంప్యూటర్లు త్వరలోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్ అశోక్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తమవంతుగా సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమంలో తన పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, జి ఎల్. ప్రసాద్, ఏ.జీఎం ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డి.జిఎం పర్సనల్ సిహెచ్.అశోక్, కేకే ఓ.సి ప్రాజెక్ట్ అధికారి, రాంబాబు, డీ.జీఎం ఐ.డి కిరణ్ కుమార్, పర్చేస్ ఆఫీసర్, బాబు, ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేటలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: సిద్దిపేటలో నిర్వహించనున్న ముఖ్యమ ంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం కామారెడ్డిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కామారెడ్డి నియోజకవర్గ బహిరంగ సభ అబ్జర్వర్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, ప్రజల సమీకరణ, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై నాయకులతో చర్చిం చారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. సిద్దిపేటలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని సూచించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి మండలం, కామారెడ్డి పట్టణం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు తరలివచ్చేలా సమన్వయంతో పనిచేయా లని కోరారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని, పార్టీ ఇచ్చే పిలుపునకు స్పందిస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ నాయకులు ప్రజలకు సభ ప్రాధాన్యతను వివరించి, భారీ జనసమీకరణతో సిద్దిపేట బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిద్దిపేటలో నిర్వహిం చనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పీసీసీ జనరల్ సెక్రటరీ, జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు

సంక్షేమానికి పెద్దపీట.. కొత్త లబ్ధిదారులకు పెన్షన్ కానుక..!!

అర్హుల గడపకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తాం..

ప్రతి నిరుపేదకు అండగా ప్రజా ప్రభుత్వం..

నవంబర్ 19న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ

రామగుండం అభివృద్ధికి రూ.1,000 కోట్లతో పనులు..

నియోజకవర్గంలో అర్హులందరికి పెన్షన్లు అందిస్తాం.. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 18 :గోదావరిఖని: ఎన్నో రోజులుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. కొత్తగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ఆయన ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంజూరు పత్రాలు పొందిన వారందరి బ్యాంకు ఖాతాల్లో నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సాయంత్రంలోపు పెన్షన్ నగదు జమ అవుతుందని వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన అప్పులను చెల్లిస్తూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నామని వివరించారు.
అలాగే సహజ మరణం సంభవించిన సందర్భంలోనూ బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందించే లక్ష్యంతో ప్రభుత్వం రూ.3,000 కోట్లతో ప్రత్యేక బీమా పథకాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

అభివృద్ధి పనులకు భారీగా నిధులు

రామగుండం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. గోదావరిఖనిలో రూ.12.50 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల




నిర్మాణం చేపడుతున్నామని, రూ.40 కోట్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. నియోజకవర్గవ్యాప్తంగా సుమారు రూ.1,000 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.
ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడంతో పాటు, రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా..!!

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి..

నవంబర్ 19 నుంచి గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక క్యాంపులు..

రేషన్ కార్డు లేని కుటుంబాలకూ నమోదు అవకాశం..



: పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :నవంబర్ 18:ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.బుధవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పథకం అమలులో భాగంగా నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపులపై ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ పథకం ద్వారా కుటుంబంలోని సంపాదించే సభ్యునికి బీమా రక్షణ కల్పించి, ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించనున్నట్లు వివరించారు.జిల్లాలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. క్యాంపుల తేదీలు, ప్రదేశాలను ముందుగానే ప్రజలకు తెలియజేసి దప్పు చాటింపు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా హెల్ప్‌డెస్క్‌లు, అవసరమైన కౌంటర్లు, తాగునీరు, కుర్చీలు, విద్యుత్, ఇంటర్నెట్, కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.



కుటుంబంలోని సంపాదించే సభ్యుని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు అర్హులని వివరించారు. ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీ ఆధారంగా వయస్సును నిర్ధారిస్తారని పేర్కొన్నారు.ఆహార భద్రత కార్డు ఉన్న కుటుంబాలు మీ సేవ ద్వారా రేషన్ కార్డు నంబర్ ఆధారంగా ముందుగా నమోదైన దరఖాస్తు వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని కుటుంబాలు సైతం ఖాళీ దరఖాస్తు ఫారం ద్వారా కొత్తగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. బీమాదారుని ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలు, మొబైల్ నంబర్, నామినీ వివరాలతో దరఖాస్తు సమర్పించవచ్చని వివరించారు.నమోదు ప్రక్రియలో వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు ప్రత్యేక సహాయం అందించాలని అధికారులకు సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన ఆహార భద్రత కార్డుదారులు సైతం సమీప క్యాంపుల్లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు లేని సందర్భంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారి ధ్రువీకరణతో వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా డేటా అందుబాటులో లేదనే కారణంతో ఏ ఒక్క అర్హుడినీ క్యాంపు నుంచి వెనక్కి పంపించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రోజు నమోదైన దరఖాస్తుల వివరాలను సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రతి ఇంటికీ పథకం వివరాలు చేరేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఓ శ్రీమాల, ఈడీఎం కవిత, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూంపల్లి-లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలి

కామారెడ్డి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి కి భూంపల్లి గ్రామస్తుల వినతి పత్రం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి:
లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సు ఆపే విధంగా చొరవ చూపుతానని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి హామీ ఇచ్చారు.
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి– లింగంపల్లి స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపాలని కోరుతూ భూంపల్లి గ్రామ పాలకవర్గం. గ్రామ ప్రజలు ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఉన్న భూంపల్లి లింగంపల్లి జనగాం కరట్లపల్లి తిమ్మజివాడి తుక్కుజివాడి గ్రామాల ప్రజలు రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారని భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి ను కోరారు. పల్లె వెలుగు బస్సులు కూడా కామారెడ్డి నుండి బాన్సువాడకు – బాన్సువాడ నుండి కామారెడ్డి కి వెళ్లే ఆర్టీసీ



బస్సులు కూడా స్టేజీల వద్ద ఆపడం లేదని గత రెండు వారాలుగా కామారెడ్డి ఆర్టీసీ డిఎం దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా పల్లె వెలుగు బస్సులు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులను లింగంపల్లి స్టేజి వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు కోరారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: సీఎస్ ఆదేశం



హైదరాబాద్, నవంబర్18:
ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎస్ సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ బీమా పథకాలన్నీ ఇందిరమ్మ బీమా గొడుగు కిందకు తీసుకొస్తున్నట్లు వివరించారు. నేతన్న, గౌడ, కార్మిక, మత్స్యకారుల రూ.2 లక్షల బీమాను రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబ సభ్యుడికి ఈ బీమా భద్రత కల్పించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. కుటుంబంలోని సభ్యులందరూ నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్లకు వివరించారు. దాదాపు నెల రోజుల పాటు ఈ నమోదు ప్రక్రియ కొనసాగనుందని అన్నారు.
ఆన్‌లైన్ నమోదుకు ప్రత్యేక యాప్ రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. పారదర్శకంగా, సమర్థవంతంగా ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు స్పష్టం చేశారు.

పులివెందులలో ఉద్రిక్తత..

పలుచోట్ల వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు

కడప, నవంబర్ 18: జిల్లాలోని పులివెందుల నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల నేపథ్యంలోనే పలు ప్రాంతాల్లో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.
ప్రధానంగా చక్రాయపేట, వేంపల్లి, వేముల మండలాల్లో గొడవలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల ఇరువర్గాల మధ్య వాగ్వాదాలు తీవ్రరూపం దాల్చి ఏకంగా దాడులకు దారితీసినట్లు తెలుస్తోంది.
హౌసింగ్ కార్పొరేషన్ డీఈఈ సస్పెన్షన్
చక్రాయపేట మండలం సురభి నాగులగుట్టపల్లిలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుకుంది. ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో పరస్పరం దాడులకు దిగారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు వేముల మండల కేంద్రంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. వేంపల్లెలో వైసీపీ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు వైసీపీ నేత సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన జనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రోడ్డుపై బైఠాయించి వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నాకు దిగారు. పులివెందుల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు జరగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

నందికొట్కూరు ఎంపీపీ ఎన్నికలపై ఉత్కంఠ



నంద్యాల, నవంబర్ 18: జిల్లాలోని నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి, పాములపాడు ఎంపీపీ ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది. ?కొత్తపల్లి మండలంలో మొత్తం 9 ఎంపీటీసీలలో టీడీపీ-4, వైసీపీ-4 స్థానాలను కైవసం చేసుకున్నాయి. దీంతో ఒక స్థానంపై వివాదం నెలకొనడంతో టీడీపీ వర్గం.. ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. అటు ?పాములపాడు మండలంలోని మొత్తం 12 ఎంపీటీసీలలో వైసీపీ 6 స్థానాల్లో, టీడీపీ 5 స్థానాల్లో గెలుపొందగా.. ఒక స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. దీంతో ఇండిపెండెంట్ మద్దతుపై ఉత్కంఠ నెలకొంది. ఇరు పార్టీలకు సమబలం వస్తే లాటరీ పద్ధతి ద్వారా ఎంపీపీని ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.
జొన్నగిరి సర్పంచు స్థానానికి తీవ్ర పోటీ
కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి సర్పంచు స్థానంపై తీవ్ర పోటీ నెలకొంది. తనను సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ.75 లక్షల చేసే విలువైన మూడు ఎకరాల పొలాన్ని గ్రామానికి రాసిస్తానని పుల్లన్న అనే వ్యక్తి దండోరా వేయించాడు. అయితే రూ.25 లక్షలు గ్రామానికి ఇస్తానంటూ మరోవ్యక్తి సుంకన్న దండోరా వేయించారు. ఈ క్రమంలో సర్పంచు స్థానం ఎవరికి వరిస్తుందనేది ఉత్కంఠగా మారింది.

ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట..





మల్లంపల్లి మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా స్వయం సహాయక సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని లబ్ధిదారులకు ఉత్తర్వులు అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా సుమారు 4.60 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కో సంఘానికి రూ.20 లక్షల వరకు రుణాలు, రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, మల్లంపల్లి మండలంలో మహిళా సంఘాలకు ఇప్పటికే రూ.20 కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడించారు. మహిళలు చిన్న దుకాణాలు, కిరాణా షాపులు, వస్త్ర దుకాణాలు, పాల కేంద్రాలు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలని పిలుపునిచ్చారు.
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన పేదలకు విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళల పేరిట ఇళ్లు, రేషన్ కార్డులు అందించడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

మండలంలో 215 మందికి పింఛన్లు

మల్లంపల్లి మండలంలోని 10 గ్రామ పంచాయతీల్లో 215 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో 138 మంది వితంతువులు, 54 మంది దివ్యాంగులు, 19 మంది ఒంటరి మహిళలు, నలుగురు గీత కార్మికులు ఉన్నారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు దుకాణాలను మంత్రి ప్రారంభించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని అధికారులకు సూచించారు.నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు, పథకం నిబంధనల ప్రకారం ఎంపిక చేసుకున్న కుటుంబ సభ్యుడు మరణిస్తే రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. పింఛన్ల మంజూరు ఉత్తర్వులు పొందిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి నాలుగైదు రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో నగదు జమయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీఆర్డీఓ చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బాల్ థాకరే ఫొటోను చింపేసిన శివసేన నాయకురాలు షైనా ఎన్‌సీ..

పుస్తకానికి వ్యతిరేకంగా ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన నాయకులు బుధవారం ఉదయం మహారాష్ట్ర రాజధాని ముంబై లో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆ పుస్తకంలో వీర్ సావర్కర్ ను కించపర్చే వ్యాఖ్యలు ఉన్నాయంటూ వారు మండిపడ్డారు. ఈ నిరసన ప్రదర్శనలో భాగంగా వీర్ సావర్కర్‌ను కించపర్చేలా ఉన్న పేజీలను వారు చింపేశారు.

అయితే ఈ క్రమంలో ఆ పార్టీ నాయకురాలు షైనా ఎన్‌సీ పొరపాటున శివసేన వ్యవస్థాపకుడైన బాల్ థాకరే ఫొటోను చింపేశారు. ఈ ఘటన మహారాష్ట్రలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నది. సేన వ్యవస్థాపకుడిని అవమానించారంటూ ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన ఆగ్రహం వ్యక్తంచేసింది. షైనా చింపిన బాల్ థాకరే ఫొటోలో ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ ఉన్నారు. అయితే షైనా బాల్ థాకరే ఫొటోను చింపడాన్ని గమనించిన సహచర నేత సంజయ్ నిరుపమ్ ఆమెకు సంజ్ఞ చేశారు.

దాంతో పొరపాటును గ్రహించిన షైనా.. తాను చింపిన ఫోటోను కాగితాల కింద హడావిడిగా దాచిపెడుతూ కనిపించారు. ఆ చింపిన ఫోటోలో ఉన్నది అయ్యర్ అని, బాల్ థాకరే కాదని ఏక్‌నాథ్ షిండే సేన నాయకులు ఆ తర్వాత బుకాయించారు. తాను చింపింది మణిశంకర్ అయ్యర్ ఫోటోనని, బాల్ థాకరే ఫోటో కాదని షైనా కూడా అన్నారు. బాల్ థాకరే పార్టీకి బద్ధశత్రువుగా ఉన్న కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నందుకు ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని సేనను లక్ష్యంగా చేసుకోవడానికి ఏక్‌నాథ్ వర్గం నేతలు అయ్యర్ దిష్టిబొమ్మను కొడుతున్న థాకరే ఫోటోను తెచ్చుకున్నారు.

ఈ ఘటన బీఎంసీలో కలకలం రేపుతోంది. యూబీటీ సేన కార్పొరేటర్‌లు షైనా ఎన్‌సీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆమెను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. బాలాసాహెబ్‌ను అవమానించడాన్ని ఎవరూ



సహించరని, సేన వ్యవస్థాపకుడిపై షిండే వర్గం ప్రదర్శిస్తున్న ప్రేమ 'నకిలీది' అని యూబీటీ సేనకు చెందిన మాజీ ముంబై మేయర్ కిషోరి పెడ్నేకర్ మండిపడ్డారు. బీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ రితు తావ్డే కార్యాలయం బయట యూబీటీ సేన కార్పొరేటర్‌లు కూడా నిరసన చేపట్టారు.

పండబెట్టి తొక్కుతవా.. రేవంత్ రెడ్డి ?

రాజగోపాల్ రెడ్డి ఏమైనా అంత ఈజీగా కనిపిస్తున్నడా..?

। సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడే భాషపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనదైన శైలిలో స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఏమంటడు.. కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు తీసుకపోతుండంటడా.. ఎవడాడు.. పండబెట్టి తొక్కుతా అంటడు.. నువ్వేం ముఖ్యమంత్రికి.. నీ భాష ఏందయ్యా.. మంత్రిగా లేకున్నా సరే కానీ మీరే ఉండండి.. పదవుల్లో.. ఏమన్నా అంటే కొడంగల్ అంటవ్.. ఆయన మధిర అంటుండు.. ఉత్తమ్ కుమారేమో హుజూర్ నగర్ అంటుండు.. మరి మా పరిస్థితి ఏంది.. నేనడిగిన దాంట్లో తప్పేముంది.. అడుగొద్దా..? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రిగా.. రూ.10 వేల కోట్లు కొడంగల్ తీసుకుపోతా అంటున్నవ్ కదా.. మునుగోడు శాసనసభ్యుడిగా అడుగుతున్నా ఇది అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న కరువు ప్రాంతం.. విషం తాగుతున్నరు.. జనం.. చెరువు, కుంటకు కూడా ఒక రూ.500 కోట్లు ఇయ్యకపోతిరి.. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ మూడేండ్లాయె.. ఇంకా పనిమొదలే కాకపాయే.. మరి రోడ్లకు పైసలియ్యకపోతిరి.. ప్రభుత్వ బడులు, చౌటుప్పల్‌లో వంద పడుకల



ప్రభుత్వ ఆస్పత్రి మొదలు కూడా కాలేదు.. మరి అడగపోతే ఎట్లా..? నాలుగు గోడల మధ్య రిప్రజెంటేషన్ ఇస్తేనేమో మీరు పట్టించుకుంటలేరాయే.. బయట మాట్లాడితేనేమో క్రమశిక్షణ అంటుంది.. ఏం క్రమశిక్షణ నువ్వేం అంటవ్.. కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు కాకపోతే.. రూ.20 వేల కోట్లు తీసుకుపోనని రాజగోపాల్ రెడ్డి సూచించారు.

ఒక కాంగ్రెస్ పార్టీ సీనియర్ శాసనసభ్యుడు అడుగుతుంటే అది పాజిటివ్‌గా ఆలోచించి వెనుకబడ్డ నియోజకవర్గాలను అన్నింటిని అభివృద్ధి చేస్తాననాల్సింది పోయి పండబెట్టి తొక్కుతవా..? ఏం తొక్కించుకునేందుకు రాజగోపాల్ రెడ్డి ఏమైనా అంత ఈజీగా కనిపిస్తున్నడా..? నీకు అదృష్టం కలిసొచ్చింది ముఖ్యమంత్రి అయినవ్.. ఇంకా రెండేళ్లు కూడా మంచిగా ఉండు.. తెలంగాణ ప్రజలను మంచిగా చూసుకో.. కొడంగల్‌తోపాటు వెనుకబడిన నియోజకవర్గాలు మునుగోడుతోపాటు ఆదిలాబాద్ కానీ , ములుగు కానీ వాటిని కూడా మంచిగా చూసుకో నాయనా.. అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచించారు.



UPI యూజర్లకు అలర్ట్..

కాసేపు లావాదేవీల నిలిపివేత

యూపీఐ వినియోగదారులకు ప్రధానంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు ముఖ్య గమనిక. నవంబర్ 19న (గురువారం) తెల్లవారుజామున 45 నిమిషాల పాటు యూపీఐసేవలు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి. షెడ్యూల్డ్ మెయింటెనెన్స్‌లో భాగంగా ఈ అంతరాయం ఏర్పడనుందని బ్యాంక్ వెల్లడించింది.

ఎస్‌బీఐ ప్రకటన ప్రకారం.. నవంబర్ 19న తెల్లవారుజామున 1:15 గంటల నుంచి 2:00 గంటల వరకు సాధారణ యూపీఐ సేవలు అందుబాటులో ఉండవు. అయితే నిర్వహణ పనులు ముందుగానే పూర్తయితే సేవలను నిర్ణీత సమయం కంటే ముందే పునరుద్ధరించే అవకాశం ఉంది.

ఈ సమయంలో ఎస్‌బీఐ ఖాతాలకు అనుసంధానమైన యూపీఐ చెల్లింపులు చేసేవారు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. గూగుల్ పే, ఫోన్‌పే వంటి యాప్‌ల ద్వారా ఎస్‌బీఐ ఖాతాను ఉపయోగించి చేసే సాధారణ యూపీఐ లావాదేవీలపైనా ఈ ప్రభావం ఉండవచ్చు.

యూపీఐ లైట్‌తో చెల్లింపులు

సాధారణ యూపీఐ సేవలు నిలిచిపోయినప్పటికీ, యూపీఐ లైట్ సేవలు యథావిధిగా కొనసాగుతాయని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. కాబట్టి ఈ సమయంలో చిన్న మొత్తాల చెల్లింపులు చేయాల్సిన వారు యూపీఐ లైట్‌ను ఉపయోగించుకోవచ్చు. అత్యవసర చెల్లింపులు చేయాల్సిన కస్టమర్లు ముందుగానే ఈ సదుపాయాన్ని యాక్టివేట్ చేసుకుని అవసరమైన మొత్తాన్ని అందులో లోడ్ చేసుకోవడం మంచిది.

ఏడాది కిందటి ధరకు వెండి



రూ. 1.69 లక్షలకు డౌన్

పసిడి రూ.1,400 క్షీణత

అంతర్జాతీయంగా సెంటిమెంట్ బలహీనంగా ఉండటం, రూపాయి బలపడటం తదితర కారణాలతో మంగళవారం దేశీ మార్కెట్లో వెండి, పసిడి రేట్లు క్షీణించాయి. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం ఢిల్లీ బులియన్ మార్కెట్లో కేజీ వెండి ధర రూ. 9,500 (5.3%) పతనమై రూ. 1.69,000కు పడిపోయింది. ఇది ఏడాది కనిష్ట స్థాయి. చివరిసారిగా గతేడాది నవంబర్ 13న వెండి రేటు ఈ స్థాయి వద్ద ట్రేడయ్యింది. నవంబర్ 5 నుంచి ఎనిమిది సెషన్లలో వెండి ధర ఏకంగా రూ. 25,000 (దాదాపు 13 శాతం) క్షీణించింది. మరోవైపు, పసిడి రేటు వరుసగా ఆరో సెషన్లోనూ తగ్గింది. 99.9 శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,400 క్షీణించి రూ. 1,38,600కి చేరింది. నవంబర్ 9 నుంచి పుత్తడి రేటు రూ. 8,300 (దాదాపు 6%) మేర తగ్గింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.51 స్థాయికి బలపడటం కూడా పసిడి, వెండి ధరలపై ప్రభావం చూపినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఇక అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో ఔన్సు బంగారం ధర పెద్దగా మార్పు లేకుండా 3,856 డాలర్ల వద్ద, వెండి 1% పెరిగి 47.44 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

వినడం లేదా చదవడం..

రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనం ఇస్తుంది.



పుస్తకం చదివి నేర్చుకోవడం, ఆడియో రూపంలో విని తెలుసుకోవడం.. ఈ రెండింటిలో ఏది మెరుగైన పద్ధతి అనే సందేహం చాలామందికి ఉంటుంది. పాడ్‌కాస్ట్‌లు, ఆడియో పుస్తకాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ చదవడం ఎందుకు ముఖ్యమనే ప్రశ్న కూడా తలెత్తుతుంది. భాషను మన మెదడు ఎలా అర్థం చేసుకుంటుంది, జీవసంబంధమైన అంశాలు, సామాజిక అనుభవాలు భాషా నైపుణ్యాలను ఎలా ప్రభావితం చేస్తాయనే విషయాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. పుస్తకం చదివినా, ఎవరో చెప్పేది విన్నా ప్రధాన లక్ష్యం సమాచారాన్ని అర్థం చేసుకోవడమే. అయితే ఈ రెండు ప్రక్రియలు ఒకేలా ఉండవు. రెండింటిలోనూ మెదడులోని కొన్ని భాషా, ఆలోచనా వ్యవస్థలు పనిచేసినప్పటికీ, సమాచారాన్ని స్వీకరించే విధానాన్ని బట్టి మెదడు వేర్వేరు పనులు చేస్తుంది. అందువల్ల వినడం వల్ల చదవడం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలు రావు. అలాగే చదవడం వల్ల వినడం ద్వారా పొందే అన్ని అనుభవాలు లభించవు. రెండింటికీ ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.


చదువుతున్నప్పుడు ఏం జరుగుతుంది..?

పుస్తకం చదివేటప్పుడు మెదడు అనేక దశల్లో పనిచేస్తుంది. ముందుగా అక్షరాల ఆకృతులను గుర్తించి, వాటిని పలుకుల శబ్దాలతో అనుసంధానిస్తుంది. ఆ శబ్దాలకు సంబంధించిన అర్థాలను గ్రహించి, పదాలు, వాక్యాలు, పేరాగ్రాఫ్‌ల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకుంటుంది. విరామ చిహ్నాలు, పేరాగ్రాఫ్‌ల విభజన, ముద్రించిన అక్షరాల ప్రత్యేక గుర్తులు వంటి అంశాలు సమాచారాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి. అలాగే పాఠకులు తమకు అనుకూలమైన వేగంతో చదవవచ్చు. అవసరమైతే ఒక వాక్యాన్ని మళ్లీ చదవవచ్చు. వినేటప్పుడు మాత్రం మాట్లాడే వ్యక్తి వేగానికి అనుగుణంగా సమాచారాన్ని గ్రహించాలి. మాట్లాడిన మాటలు క్షణాల్లో ముగిసిపోతాయి కాబట్టి, అప్పుడే విన్న విషయాలను జ్ఞాపకంలో ఉంచుకుని తదుపరి మాటలతో అనుసంధానించాలి. మాట్లాడేటప్పుడు పదాల మధ్య స్పష్టమైన విరామాలు ఉండవు. శబ్దాలు ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. దీంతో ఏ శబ్దం ఏ పదానికి చెందుతుందో మెదడు త్వరగా గుర్తించాలి. పదాల అర్థాన్ని తెలుసుకోవడంతోపాటు మాట్లాడే వ్యక్తి స్వరం, ఎవరు మాట్లాడుతున్నారు, సందర్భం ఏమిటి వంటి అంశాలను కూడా గమనించాలి.

వినడం సులభమా..?

చదవడం కంటే వినడం సులభమని చాలామంది భావిస్తారు. కానీ క్లిష్టమైన లేదా కొత్త విషయాలను అర్థం చేసుకోవడంలో వినడం కొన్నిసార్లు మరింత కష్టంగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. కల్పిత కథల వంటి సరళమైన విషయాల్లో చదవడం, వినడం ద్వారా సమాచారాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం దాదాపు ఒకేలా ఉంటాయి. అయితే వాస్తవాలు, భావనలు లేదా ఒక ప్రక్రియ ఎలా పనిచేస్తుందో వివరించే వ్యాసాలు, పుస్తకాల విషయంలో తేడాలు కనిపిస్తాయి. కల్పిత కథలు చదివేటప్పుడు సామాజిక అవగాహన, కథనానికి సంబంధించిన మెదడు భాగాలు చురుకుగా పనిచేస్తాయి. సమాచారాత్మక రచనలు చదివేటప్పుడు వ్యూహాత్మక ఆలోచన, లక్ష్యంపై దృష్టి పెట్టేందుకు సహాయపడే మెదడు వ్యవస్థలు పనిచేస్తాయి. చదవడం ద్వారా అర్థం చేసుకోవడం కూడా సులభం అవుతుంది.

నిరంతర ఒత్తిడితో శరీరంలో దెబ్బతినే ప్రధాన అవయవాలివే..!



ఇప్పుడున్న ఉరుకులు పరుగుల లైఫ్ స్టైల్లో ఒత్తిడి (రీతీవం) అనేది సర్వసాధారణమైన సమస్యగా మారిపోయింది. ఆఫీసు పని భారం, కుటుంబ బాధ్యతలు, ఆర్థిక ఇబ్బందులు, భవిష్యత్తుపై ఆందోళన వంటివి మనిషిని నిరంతరం ఒత్తిడికి గురిచేస్తున్నాయి. చాలామంది ఒత్తిడిని కేవలం ఒక మానసిక సమస్యగా మాత్రమే భావిస్తుంటారు. కానీ, ఇది మన శరీరంలోని పలు కీలక అవయవాల పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల మెదడు సామర్థ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణవ్యవస్థ దెబ్బతింటాయి. ఫలితంగా తలనొప్పి, నిద్రలేమి, అధిక రక్తపోటు (ఎజూ), కడుపునొప్పి, ఎసిడిటీ వంటి సమస్యలు వేధిస్తాయి. అసలు ఒత్తిడి శరీరంలో ఎలాంటి మార్పులు తెస్తుంది..? ఏయే అవయవాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం..

1. మెదడు, మానసిక ఆరోగ్యంపై ప్రభావం..

మనం ఒత్తిడికి లోనైనప్పుడు శరీరంలో 'కార్టిసాల్', 'అడ్రినలిన్' అనే హార్మోన్లు విడుదలవుతాయి. క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడానికి ఇవి శరీరాన్ని సిద్ధం చేస్తాయి. అయితే, ఈ ఒత్తిడి ఎక్కువ కాలం కొనసాగితే మెదడు పనితీరు మందగిస్తుంది. నిరంతర ఒత్తిడి వల్ల విషయాలను గుర్తుంచుకునే సామర్థ్యం, కొత్త విషయాలు నేర్చుకునే ఆసక్తి తగ్గిపోతాయి. ఏ పనిపైనా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేకపోవడం జరుగు తుంది. మనసులో ఆందోళన, అశాంతి వల్ల రాత్రిపూట కంటినిండా నిద్రపట్టదు. చిన్నచిన్న విషయాలకే విపరీతమైన కోపం రావడం, మూడ్ స్వింగ్స్ ఏర్పడతాయి. దీర్ఘకాలంలో ఇది తీవ్రమైన ఆందోళన సమస్యలకు దారితీస్తుంది.

2. గుండె ఆరోగ్యానికి ముప్పు..

ఎల్లప్పుడూ ఆందోళనతో ఉండటం వల్ల శరీరంలో స్ట్రెస్ హార్మోన్ల స్థాయి పెరిగి, రక్తనాళాలపై ఒత్తిడి పడుతుంది. ఒత్తిడి సమయంలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంటుంది. భయం లేదా ఆందోళన కలిగినప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం గమనించ వచ్చు. ఒత్తిడిని తగ్గించుకునే క్రమంలో కొందరు అతిగా తినడం, ధూమపానం చేయడం, శారీరక శ్రమ తగ్గించడం వంటివి చేస్తారు. ఇవన్నీ కలిసి భవిష్యత్తులో గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి.

3. జీర్ణవ్యవస్థపై తీవ్ర దెబ్బ..


ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు కడుపునొప్పి, గ్యాస్ లేదా ఎసిడిటీ రావడాన్ని మీరెప్పుడైనా గమనించారా..? మన మెదడుకు, పొట్టకు మధ్య అత్యంత బలమైన సంబంధం ఉంటుంది. దీన్నే వైద్య పరిభాషలో 'గట్-బ్రెయిన్ కనెక్షన్' అంటారు. ఒత్తిడి ఈ సమతుల్యతను దెబ్బతీసి జీర్ణ సమస్యలను పెంచుతుంది.

ఒత్తిడి వల్ల కడుపులో యాసిడ్ రిఫ్లక్స్ పెరిగి ఛాతీలో మంటగా అనిపిస్తుంది. పేగుల సున్నితత్వం పెరిగి కడుపులో పట్టేసినట్లు నొప్పి వస్తుంది. జీర్ణక్రియ వేగంలో మార్పులు రావడం వల్ల మలబద్ధకం లేదా విరేచనాల సమస్య తలెత్తుతుంది. కొందరు ఒత్తిడిలో ఉన్నప్పుడు విపరీతంగా తింటే, మరికొందరికి అసలు ఆకలి వేయదు. అలాగే 'ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్' (xదీూ) ఉన్నవారిలో లక్షణాలు మరింత తీవ్రమవుతాయి.

ఒత్తిడిని జయించడానికి సులభమైన మార్గాలు..

జీవనశైలిలో కొన్ని చిన్నచిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఒత్తిడిని సమర్థంగా నియంత్రించుకోవచ్చు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడవడం, యోగా లేదా తేలికపాటి వ్యాయామాలు చేయడం వల్ల ఒత్తిడి హార్మోన్లు తగ్గుతాయి. ప్రతిరోజూ 7 నుంచి 9 గంటల పాటు ప్రశాంతంగా నిద్రపోయేలా చూసుకోవాలి.

పొట్టకింది కొవ్వుతో ఇబ్బందిగా ఉందా..



అతిగా ఆహారం తీసుకోవడం, మానసిక ఒత్తిడి కేలరీలు ఎక్కువగా ఉండే ఫుడ్ తినడం, హార్మోన్ల మార్పులు తదితర అనేక కారణాలవల్ల పొట్టకింద కొవ్వు పెరుగుతుంది. పొట్టచుట్టూ కొవ్వు చేరడంవల్ల అందహీనంగా కూడా కనిపిస్తుంటారు. అందుకే బెల్లీ ఫ్యాట్ ను కరిగించుకునేందుకు నానా ప్రయత్నాలు చేస్తుంటారు. నచ్చిన ఫుడ్‌కు దూరంగా ఉంటారు. చెమటలు చిందేలా వ్యాయామాలు చేస్తారు. అయినా ఫ్యాట్ తగ్గక ఆవేదన చెందుతుంటారు. కానీ కొన్ని సింపుల్ టిప్స్ ను ఫాలో అయితే బెల్లీ ఫ్యాట్‌ను సులువుగా తగ్గించుకోవచ్చు.

చిట్కాలు

బెల్లీ ఫ్యాట్‌ను కరిగించుకోవాలనుకునేవారు ముందుగా అల్లంటీని డైలీ డైట్‌లో చేర్చుకోవాలి. అల్లం టీ తీసుకోవడంవల్ల శరీరంలో సహజంగా వేడి పుడుతుంది. ఈ వేడి అధిక కేలరీలను, కొవ్వును కరిగిస్తుంది.

అలాగే ప్రతి రోజు ఉదయం నానబెట్టిన బాదాం గింజలను ఎనిమిది నుంచి పది వరకు తీసుకోవాలి. ఎందుకంటే బాదాంలో ఉండే మెగ్నీషియం మజిల్ స్ట్రెంథ్‌ను పెంచుతుంది. తద్వారా బెల్లీ ఫ్యాట్ త్వరగా తగ్గుతుంది.ఫైబర్ ఎక్కువగా, కేలరీలు తక్కువగా ఉండే బాదాం పప్పు తీసుకోవడంవల్ల ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. ఫలితంగా పొట్టకింద కొవ్వు తగ్గిపోతుంది.

ప్రతి రోజు ఉదయం లేదా రాత్రి సమయంలో ఒక కప్పు గ్రీన్ టీ తీసుకోవాలి. గ్రీన్ టీ కూడా బెల్లీ ఫ్యాట్‌ను సులువుగా కరిగిస్తుంది.అలాగే రాత్రిపూట పరి అన్నానికి బదులుగా ఓట్స్ లేదా బ్రౌన్ రైస్ తీసుకోవాలి. తద్వారా కూడా బెల్లీ ఫ్యాట్‌కు చెక్ పెట్టవచ్చు.శరీరానికి సరిపడా నీరు అందినప్పుడే టాక్సిన్స్ తొలగిపోయి పొట్టచుట్టూ కొవ్వు కరుగుతుంది.



వచ్చే ఏడాది థియేటర్స్‌క రానున్న సీక్వెల్ సినిమాలు ఇవే!

రీసెంట్ టైమ్స్‌లో కథలో ఏమాత్రం స్కోప్ ఉన్నా సీక్వెల్‌ను ప్రకటించేస్తున్నారు మేకర్స్. అయితే ప్రకటించిన ఆ సీక్వెల్ సినిమాలు సెట్స్‌కు ఎప్పుడు వెళ్తాయి? అసలు వెళ్తాయా? లేదా? అన్న అంశాలు వివిధ కారణాలపై ఆధారపడి ఉంటాయి. కానీ వచ్చే ఏడాది రిలీజ్ కావడానికి ఇప్పటికే తెలుగులో పలు సీక్వెల్ సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. ఒకట్రెండు ఈ ఏడాదే రిలీజ్ కానున్నాయి. ఈ సీక్వెల్ ట్రెండ్‌పై ఓ లుక్ వేయండి.

ముందు కల్కి... నెక్ట్స్ సలార్

హీరో ప్రభాస్ చేతిలో ప్రజెంట్ రెండు సీక్వెల్స్ ఉన్నాయి. వీటిలో ఒకటి 'కల్కి 2898 ఏడీ 2'. మరొకటి 'సలార్ 2'. నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లోని 'కల్కి సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా రూపొందిన మైథలాజికల్ అండ్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామా 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ హీరోగా, అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పదుకోన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2024లో విడుదలై, సూపర్ హిట్‌గా నిలిచింది. ఇక 'కల్కి 2898 ఏడీ' సినిమా ఎండింగ్‌లోనే ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని, 'కల్కి 2'అనే టైటిల్‌తో రూపొందిస్తామనీ ఆల్రెడీ ప్రకటించారు మేకర్స్.

ఇదీ చదవండి: వారణాసి.. ఏదో ఒకటి తేల్చాల్సిందే

ఈ సీక్వెల్ చిత్రీకరణ ఆల్రెడీ మొదలైంది. దీపికా పదుకోన్ తప్ప ఈ సినిమా ఇతర ప్రధాన తారాగణం అయిన ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ ఈ సినిమా చిత్రీకరణలో పాల్గొంటున్నారు. కొన్ని కారణాల వల్ల దీపికా పదుకోన్ 'కల్కి 2' సినిమాలో నటించడం లేదని ఈ చిత్రనిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ప్రతినిధులు ఆల్రెడీ ప్రకటించారు. ఆ తర్వాత 'కల్కి 2898 ఏడీ'లో దీపికా పదుకోన్ పోషించిన సుమతి పాత్రను 'కల్కి 2'లో సాయి పల్లవి చేస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. అయితే ఈ విషయంపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వచ్చే ఏడాది చివరికల్లా 'కల్కి 2' చిత్రీకరణను పూర్తి చేసి, 2028 ఏడాది ఆరంభంలో ఈ సినిమాను రిలీజ్ చేయాలన్నది యూనిట్ ప్లాన్ అని తెలిసింది. ఈ దిశగా చిత్రదర్శకుడు నాగ్ అశ్విన్ సన్నాహాలు చేస్తున్నారని ఫిల్మ్‌నగర్ సమాచారం.



ప్రసవ వేదనలో వినిపించే పాట

మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద కళాకారిణి విఠాబాయి జీవిత కథ ఆధారంగా రూపొందించిన చిత్రం 'ఈథా'. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించింది. లక్ష్మణ్ ఊటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ఈ సినిమాలోని తొలి గీతం 'జీ జీ రే జీ'ని విడుదల చేశారు. ఈ పాట ద్వారా విఠాబాయి జీవితంలో జరిగిన ఓ వాస్తవ సంఘటనను చూపించారు.

తొమ్మిది నెలల గర్భిణిగా ఉన్న విఠాబాయికి ప్రదర్శన జరుగుతున్న సమయంలోనే పురిటి నొప్పులు మొదలవుతాయి. వెంటనే వేదిక వెనక్కి వెళ్లి.. ఓ బిడ్డకు జన్మనిచ్చిన ఆమె ఆ తర్వాత తన ప్రదర్శనను కొనసాగిస్తుంది. ప్రసవ వేదనలో సైతం పాటను వదిలిపెట్టని ఈ అసాధారణ ఘట్టాన్ని పాటలో హృద్యంగా తెరకెక్కించారు. ఈ పాటలో శ్రద్ధాకపూర్ సంప్రదాయ నౌవారీ చీరలో లావణి నృత్యం చేస్తూ కనిపించారు. అజయ్- అతుల్ సంగీతాన్నందించిన ఈ పాటను శ్రేయా ఘోషల్ అద్భుతంగా ఆలపించారు. ప్రస్తుతం ఈ పాట అందరిని ఆకట్టుకుంటున్నది.

పృథ్వీ షా అట్టర్ ఫ్లాప్..

అయినా జట్టు సంచలన విజయం



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2026లో మహారాష్ట్ర ఎట్టకేలకు బోణీ కొట్టింది. బుధవారం న్యూ చండీగఢ్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన ఉత్కంఠభరిత ఎలైట్ గ్రూప్-సి మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో మహారాష్ట్ర విజయం సాధించింది. చివరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన ఈ పోరులో ఆఖరి బంతికి మహారాష్ట్ర గట్టెక్కింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన హిమాచల్ ప్రదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. ఓపెనర్ ఏకాంత్ సేన్ (73 నాటౌట్; 55 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధశతకంతో జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. మహారాష్ట్ర బౌలర్లలో విక్కీ ఓస్త్వాల్ (2/15), వివేక్ షెలార్ (2/32) తలో రెండు వికెట్లు పడగొట్టారు.

అనంతరం 146 పరుగుల లక్ష్య ఛేదనలో మహారాష్ట్రకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్లోనే ఓపెనర్లు అర్షిన్ కులకర్ణి (0), కెప్టెన్ పృథ్వీ షా (1) వికెట్లు కోల్పోయి జట్టు కష్టాల్లో పడింది. ఈ సమయంలో సాహిల్ పరాఖ్ (35; 25 బంతుల్లో 6 ఫోర్లు), రుషికేశ్ సోనావనే (42; 33 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) మూడో వికెట్‌కు 75 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు.

అయితే వీరిద్దరూ ఔటయ్యాక హిమాచల్ బౌలర్ రోహిత్ కుమార్ (4/22) ధాటికి మహారాష్ట్ర వరుస వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. చివరి ఓవర్లో మహారాష్ట్ర విజయానికి 11 పరుగులు అవసరం కాగా.. ఆల్‌రౌండర్ విక్కీ ఓస్త్వాల్ (25 నాటౌట్; 18 బంతుల్లో 4 ఫోర్లు) మూడు బౌండరీలు బాది జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

20 బంతుల్లోనే శ్రేయాంక పాటిల్ హాఫ్ సెంచరీ..



ఒకానొక దశలో కర్ణాటక 12.1 ఓవర్లలో 84 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన శ్రేయాంక ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. విధ్వంసకర బ్యాటింగ్‌తో జట్టును ఆదుకుని నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 175 పరుగుల భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించింది. అయితే శ్రేయాంక పోరాటం వృథా అయింది. ఢిల్లీ జట్టు 17 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో కర్ణాటక సూపర్ లీగ్‌లో తొలి ఓటమిని చవిచూసింది.టీమిండియాలోకి రీఎంట్రీ ఇస్తుందాశ్రేయాంకకు తాజా ప్రదర్శనలు ఎంతో కీలకంగా మారాయి. గాయం కారణంగా జట్టుకు దూరమైన శ్రేయాంక.. పూర్తి ఫిట్‌నెస్ సాధించింది. అయితే ఇటీవల జింబాబ్వేతో స్వదేశంలో జరిగిన సిరీస్‌కు భారత జట్టులో చోటు దక్కించుకోలేకపోయింది. దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపిక చేసిన జట్లలోనూ సెలెక్టర్లు ఆమెను పక్కనపెట్టారు. 2023 ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత జట్టులో చివరిసారిగా ఆమె ప్రాతినిధ్యం వహించింది.

బుమ్రా మాత్రమే కాదు..

భారత బౌలర్లందరూ ప్రమాదమే: కివీస్ కెప్టెన్

న్యూజిలాండ్, భారత్ మధ్య గురువారం నుంచి రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. అయితే టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం తమకు సవాలుతో కూడుకున్నదని కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్ వెల్లడించాడు. బుమ్రా మాత్రమే కాదని భారత బౌలర్లందరూ ప్రమాదకారులే అని తెలిపాడు. గురువారం ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ముందు లాథమ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు'బుమ్రా తన ప్రత్యేకమైన బౌలింగ్ యాక్షన్‌తో పాటు బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగల సామర్థ్యంతో ప్రపంచవ్యాప్తంగా బ్యాటర్లను ఇబ్బంది పెడుతున్నాడు. ముఖ్యంగా సీమర్లకు అనుకూలించే న్యూజిలాండ్ పిచ్‌లపై అతడిని ఎదుర్కోవడం సవాలుతో కూడుకున్న పని. అతడిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై మా వంతు ప్రయత్నం చేస్తున్నాం. అయితే బుమ్రాతో పాటు భారత జట్టులోని ఇతర బౌలర్లను కూడా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నాం' అని లాథమ్ పేర్కొన్నాడు.

ముగ్గురు పేసర్లతో బరిలోకి

భారత్‌తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌లో ముగ్గురు ప్రధాన పేసర్లు, ఒక బౌలింగ్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనున్నట్లు లాథమ్ వెల్లడించాడు. మ్యాట్ హెన్రీ, జేమీసన్, జాకబ్ డఫీ పేస్ బాధ్యతలు చేపట్టనుండగా.. నాథన్ స్మిత్ అదనపు బౌలింగ్ ఆప్షన్‌గా అందుబాటులో ఉండనున్నాడు. భారత్‌తో ఇటీవల జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా కంకషన్‌కు గురైన మ్యాట్ హెన్రీ కోలుకుని టెస్టులకు సిద్ధమవడం న్యూజిలాండ్‌కు ఊరటనిచ్చే అంశం. భారత్‌తో జరిగిన నాలుగో వన్డేలో హెన్రీ ఆరు వికెట్లతో చెలరేగిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో ఈ సిరీస్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రస్తుత సైకిల్‌లో ఆరు టెస్టులు ఆడిన న్యూజిలాండ్ నాలుగు విజయాలు, ఒక ఓటమితో అగ్రస్థానంలో కొనసాగుతోంది. భారత్ నాలుగో స్థానంలో ఉంది. వచ్చే ఏడాది జరిగే ఫైనల్‌కు చేరాలంటే టీమిండియాకు ఈ సిరీస్ కీలకం కానుంది

